




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

ఆదివారం 16 నవంబర్ 2025


# డీసీఎంఎస్ వరి కొనుగోలు కేంద్రం ఏర్పాటు

**కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపిన రైతులు**

**కొనుగోలు కేంద్రాలను ఎప్పటికీ అప్పుడు పర్యవేక్షిస్తున్న తహసిల్దార్ కృష్ణ**

**పుల్కల్ మేజర్ న్యూస్**

మండల కేంద్రంలో ప్రతి సంవత్సరం రెండు వరికొనుగోలు కేంద్రాల ద్వారా వరి ధాన్యం రైతులు అమ్ముతూ వచ్చారు ఇటీవల డీసీఎంఎస్ వరి కొనుగోలు కేంద్రం ఆలస్యం అవడంతో రైతులు చాలా ఇబ్బందులు పడ్డారు అనుకోకుండా కొనుగోలు కేంద్రం తనిఖీకి వచ్చిన కలెక్టర్ ప్రావీణ్య కు రైతులు తమ బాధను వివరించారు స్పందించిన కలెక్టర్ మరుసటి రోజు డీసీఎం ఎస్ ద్వారా కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు దీనితో రైతులు వారి ధాన్యాన్ని మ్యాచర్ రాగానే



మిగతా 2 లో..

## అంతారం పాండురంగ విట్టలేశ్వర ఆలయాన్ని దర్శించుకున్న మంత్రి



**మునిపల్లి సూర్య మేజర్ న్యూస్:**

మండలంలోని అంతారం గ్రామంలో గల శ్రీ పాండురంగ వితలేశ్వర ఆలయాన్ని శనివారం నాడు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ దర్శించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రికి ఆలయ అర్చకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం మంత్రి దామోదరను సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ పూజా కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, రాయికోడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ రాంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు రసూల్ పటేల్, మాజీ ఎంపీటీసీ పాండు, మాజీ కోఆప్షన్ నెంబర్ రహీం తదితరులు ఉన్నారు.

# చెరువులో చేప పిల్లల విడుదల

**చేప పిల్లల పంపిణీ పారదర్శకంగా ఉండేలా చెరువుల వద్ద సైన్ బోర్డు ల ఏర్పాటు**

**హుస్నాబాద్ పశువైద్య శాల ఆధునీకరణ చేపల మార్కెట్ స్టోరేజ్ సెంటర్ పాల శీతలీకరణ కేంద్రం ఏర్పాటు చేస్తాం.**

**హుస్నాబాద్ టూరిజంగా అభివృద్ధి చేసి మత్స్య సంపద ద్వారా ఆర్థిక వృద్ధి సాధించేలా చర్యలు -**

**చేపల పంపిణీ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి**

**హుస్నాబాద్, మేజర్ న్యూస్ :**

హుస్నాబాద్ లో మత్స్య సంపద మరింత అభివృద్ధి చెందేలా చర్యలు తీసుకుంటామని సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలోని ఎల్లమ్మ చెరువులో చేప పిల్లల విడుదల కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్ లు వెల్లడించారు. శనివారం హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువు లో 5.17 లక్షల రూపాయలతో 3 లక్షల చేప పిల్లలు విడుదల చేశారు. ఎల్లమ్మ చెరువులో ఉచిత చేప పిల్లల పంపిణీ ద్వారా 253 మంది మత్స్య కారుల కుటుంబాలకు లబ్ధి చేకూరనుందని నియోజకవర్గం మొత్తం 165 చెరువులకు గాను 38 లక్షల 92 వేల ఉచిత చేప పిల్లలు విడుదల





చేయనున్నట్లు తెలిపారు. ఈ పథకం వల్ల నియోజకవర్గంలో 4,144 మంది మత్స్య కారుల కుటుంబాలకు లబ్ధి చేకూరుతుందని ఉచిత చేప పిల్లల పంపిణీ ద్వారా మత్స్య కారులను ఆర్థికంగా బలోపేతం చేసి,రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో మత్స్య శాఖ కీలకంగా మారేలా ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని చెప్పారు. ఇప్పటికే నియోజకవర్గంలో ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళా

మిగతా 2 లో..

## దేశ స్వాతంత్ర్యం కోసం తొమ్మిదేండ్లు జైలు జీవితం గడిపిన జవహర్ లాల్ నెహ్రూ

**- బాలల దినోత్సవంలో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి**

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

తొమ్మిదేండ్లు 3259 రోజులు ఈ దేశ ప్రజల స్వాతంత్ర్యం కోసం జవహర్ లాల్ నెహ్రూ జైలు జీవితం గడిపారని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. పండిట్ జవహర్ లాల్ నెహ్రు 136వ జయంతి సందర్భంగా



మిగతా 2 లో..

## కొనుగోళ్లల్లో వేగం పెరగాలి



2 లో..

# డీసీఎంఎస్ వరి కొనుగోలు కేంద్రం ఏర్పాటు



(మొదటి పేజీ తరువాయి..)

కొనుగోలు చేస్తున్నారు లేదంటే రోడ్లపై ఆరబోసి కల్లాలలో ఆరబోసిన ధాన్యానికి 15 20 రోజులు రాత్రింబవళ్లు కాపలా ఉండేవారిమని ఒకే సెంటర్ ఉండడం వల్ల సీరియల్ నెంబర్ వచ్చే వరకు వెయిట్ చేసే వారిని దీనితో రైతులకు చాలా ఇబ్బందులు అవుతుండేవి అని రైతులు వాపోయారు డీసీఎంఎస్ ద్వారా కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడం వలన మ్యాచర్ రాగానే తొందరగా వరి ధాన్యం తూకం చేసి అమ్ముకుంటున్నాము అని ఆరబోసిన ధాన్యం తొందరగా ఎక్కువ రోజులు ఆలస్యం కాకుండా అమ్ముకోవడం జరుగుతుందని రైతులు సంతోషం వ్యక్తపరిచారు

### కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసిన కలెక్టర్ అమ్మకు ధన్యవాదాలు

**రైతు చాకలి రాములు పుల్కల్....**



కల్లాలలో వరి కోత కొసిన వరి ధాన్యాన్ని ఆరబోసి సీరియల్ వచ్చేదాకా 15 రోజులు రాత్రింబవళ్లు కాపలా ఉండాల్సి వస్తుండే అలాంటిది ఐదు ఆరు రోజులు ఎండకు ఆరబోసి మ్యాచర్ రాగానే కొనుగోలు కేంద్రం వారు తూకం చేయడం జరుగుతుంది దీనితో మాకు చాలా మేలు జరిగినది....

### రైతులకు ఇబ్బందులు కలగకుండా చూసిన కలెక్టర్ అమ్మకు కృతజ్ఞతలు

**పిట్ల వీరేశం పుల్కల్**



రైతుల మేలు కొరకు రెండు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేసి రైతులకు ఇబ్బందులు లేకుండా మ్యాచర్ రాగానే కొనుగోలు అయ్యే విధంగా సహాయం చేసిన కలెక్టర్ అమ్మకు రుణపడి ఉంటాం...

### రైతులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా చేయడమే ప్రభుత్వ ధ్యేయం



**తాసిల్దార్ కృష్ణ....**

వరి కొనుగోలు విషయంలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు ఉండకూడదని ఆరబెట్టిన ధాన్యం ఎక్కువ రోజులు ఉండడం వల్ల ధాన్యం బరువు తగ్గిపోతుంది అని మ్యాచర్ రాగానే కొనుగోలు కేంద్రాలలో వరి ధాన్యాన్ని అమ్ముకోవచ్చని రైతులకు ఎటువంటి ఇబ్బందులు ఉండకూడదు అని రెండు వరి కొనుగోలు సెంటర్ల ఏర్పాటు చేయడం జరిగిందని ఎవరైనా రైతులకు ఇబ్బంది పెడితే వారిపై చర్యలు తీసుకుంటామని తాసిల్దార్ కృష్ణ అన్నారు.

# చెరువులో చేప పిల్లల విడుదల

(మొదటి పేజీ తరువాయి..)

సంఘాలకు 3 మొబైల్ ఫిష్ రిటైల్ అవుట్లెట్ అందించడం జరిగిందని అంతేకాకుండా ప్రమాదవశాత్తు మత్స్యకారులు మరణిస్తే వారికి గ్రూప్ యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ పాలసీ తీసుకొని వచ్చి 5 లక్షల రూపాయలు బీమా కల్పిస్తూ వారికి కుటుంబానికి భరోసా కల్పిస్తుందన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ హుస్నాబాద్ లో వెటర్నరీ హాస్పిటల్ నూతన భవనాన్ని నిర్మించి అధునాతన వెటర్నరీ హాస్పిటల్ నిర్మించాలని, అదేవిధంగా అసంపూర్తిగా ఉన్న మోడర్న్ చేపల మార్కెట్ ను పూర్తి చేయాలని ,వెటర్నరీ డాక్టర్ పోస్టు మంజూరు చేయాలని,గోపాల మిత్ర సమస్యలు పరిష్కరించాలని మత్స్య పశు సంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరికి మంత్రి విజ్ఞప్తి చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తికి స్పందించి హుస్నాబాద్ పశువైద్య శాల ఆధునీకరణ , చేపల మార్కెట్ స్టోరేజ్ సెంటర్ పాల శీతలీకరణ కేంద్రం ఏర్పాటు చేస్తామని మంత్రి వాకిటి శ్రీహరి హామీ ఇచ్చారు. గురుకులాల్లో మటన్ ,చికెన్ లాగా చేపలు కూడా మెనూ ఉండాలని ఇటీవల మంత్రి వాకిటి శ్రీహరి లేవనెత్తిన అంశాలు గురుకులాల్లో మెనూలో చేపలు కూడా ఉండేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువు లో 3 లక్షల చేప పిల్లలు వేయగా ఇంకో 60 వేల చేప పిల్లలు, రొయ్యలు వేయాలని కోరారు. హుస్నాబాద్ టూరిజం అభివృద్ధి చేస్తున్నామని ఇక్కడికి వచ్చే వారు చేపలు కొనేలా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ ఎప్పుడూ నియోజకవర్గం గురించి ఆలోచించే వ్యక్తి పొన్నం ప్రభాకర్ అని కొనియాడారు. మత్స్య శాఖకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 123 కోట్లు కేటాయించారనీ దానికి మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక పాత్ర పోషించారని తెలిపారు. ఈ బడ్జెట్ లో 84 కోట్ల చేపపిల్లలు 10 కోట్ల రొయ్య పిల్లలు రాష్ట్రంలో ఉన్న 26వేల నీటి వనరుల్లో ఉచిత చేప పిల్లల పంపిణీ చేయడం జరుగుతుందని వెల్లడించారు.గతంలో చేపపిల్లల పంపిణీలో విషయంలో అవకతవకలు జరిగాయని ఈసారి ఏ చేప దాని సైజు ,అవి ఎన్ని చేప పిల్లలు అని తెలిపేలా పారదర్శత కోసం చెరువుల వద్ద సైన్ ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. మత్స్య సంపదపై రాష్ట్రంలో 5 లక్షల మంది మత్స్య కారుల కుటుంబాలు ఆధారపడి ఉన్నాయని వారి అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు.చేపల ఉత్పత్తి కేంద్రాలు గణనీయంగా పెంచి ఇతర ప్రాంతాలకు సరఫరా చేసేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని అత్యాధునిక సదుపాయాలతో ఫిష్ మార్కెట్లు కూడ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. గుర్తించిన మత్స్యకారులకు కోటి40 లక్షలతో ఇన్సూరెన్స్ పాలసీ తీసుకొని వచ్చామనీ మంత్రి వాకిటి శ్రీహరి పేర్కొన్నారు. హుస్నాబాద్ ప్రాంత అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. చేపల పంపిణీలో అవినీతికి తావులేకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి మార్గదర్శకత్వంలో పారదర్శకంగా చేప పిల్లల పంపిణీ చేస్తున్నామని ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్ వెల్లడించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హైమవతి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి, కోహెడ మార్కెట్ కమిటీ చైర్మన్ నిర్మలా జయరాజ్ సింగిల్ విండో చైర్మన్ శివయ్య, మత్స్య సహకార సంఘం నాయకులు, ఇతర ముఖ్య నేతలు, అధికారులు పాల్గొన్నారు



# కొనుగోళ్లల్లో వేగం పెరగాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**పాపన్నపేట మేజర్ న్యూస్:**

ధాన్యం డబ్బులు చెల్లింపులలో మరింత వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. మండల కేంద్రంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తహసిల్దార్ తో కలిసి పరిశీలించారు.ముందుగా కేంద్రానికి ఇప్పటివరకు వచ్చిన ధాన్యం ఎంత, అందులో ఎంత మేరకు కొనుగోలు చేసారు... ఇంకా తేమ శాతం రావాల్సిన ధాన్యం ఎంత ఉంది, కొనుగోలు పూర్తి అయిన ధాన్యం వివరాలు ఆన్లైన్ లో నమోదు చేసారా లేదా, అలాగే కొనుగోలు అయిన ధాన్యంట్యాగ్ చేసిన మిల్లులకి తరలిస్తున్నారా లేదా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... ఈ ఖరీఫ్ సీజన్ కి సంబందించి...ధాన్యం డబ్బుల చెల్లింపులలో మరింత వేగం పెంచి ముందుకు పోవాలని తెలిపారు.గత సంవత్సరం ఇదే నెలలో 10,185 మంది రైతుల నుంచి 61,231.960 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి 4.71 కోట్ల రూపాయలను చెల్లించగా,ప్రస్తుత సీజన్ కి ఇప్పటివరకు 27,252 మంది రైతుల నుండి 1,14,077.960 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి 102.84 కోట్ల చెల్లింపులు జరిగాయన్నారు.తేమ శాతం వచ్చి కొనుగోలు కి సిద్ధంగా ఉన్న ధాన్యం కొనుగోలు వేగవంతం గా జరగాలన్నారు.అదే విధంగా కొనుగోలు కి సంబందించిన రిజిస్టర్ లన్ని పక్కాగా నిర్వహించాలన్నారు.ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగేలా..స్పెషల్ ఇన్స్పెక్షన్ టీం ను నియమించి పర్యవేక్షణ చేసేలా తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో కొనుగోలు కేంద్ర నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# దేశ స్వాతంత్ర్యం కోసం తొమ్మిదేండ్లు జైలు జీవితం గడిపిన జవహర్ లాల్ నెహ్రూ

(మొదటి పేజీ తరువాయి..)



సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని రామ్ నగర్ లో జగ్గారెడ్డి ఇంటి వద్ద ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు నిర్వహించారు. బీహార్ ఎన్నికల్లో ప్రజలు ఓటేశారా? మిషన్లు ఓట్లేశాయా? బీహార్ ఎన్నికల్లో ప్రజలు ఓటేశారా? మిషన్లు ఓట్లేశాయా? అర్థం కావడం లేదని జగ్గారెడ్డి చమత్కరించారు. రాహుల్ గాంధీకి ఒకటే చెప్పదలుచుకున్న.. బీహార్ పోతే పోయింది, కానీ రాహుల్ గాంధీ ఈ దేశానికి ప్రధాని కావాల్సిన అవసరం ఉందని నొక్కిచెప్పారు. ఈ దేశ ప్రజలు క్షేమంగా ఉండాలంటే రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాలని ఆయన ఆకాంక్షించార. మోతీలాల్ నెహ్రూ, జవహర్ లాల్ నెహ్రూ కుటుంబం ఈ దేశం కోసం ఆస్తులు పంచారని చెప్పారు. అంతేగాకుండా తమ విలువైన ప్రాణాలను ఫణంగా పెట్టారని గుర్తుచేశారు. అన్నిటికంటే మంచి పరిపాలన చేశారని వివరించారు. కొంతమంది రాజకీయ మూరు?లు ఆ కుటుంబం దేశం కోసం ఏం చేసిందని మాట్లాడటం బాధాకరమని అన్నారు. సంగారెడ్డి పాత బస్టాండ్ రామ్ నగర్ లో జగ్గారెడ్డి ఇంటి వద్ద బాలల దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమంలో పండిట్ నెహ్రూ, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీల జీవిత చరిత్రను తెలిపేలా ప్రత్యేక డాన్స్, స్కిట్లతో కూడిన సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. దేశ అభివృద్ధి కి ప్రధాన మంత్రిగా నెహ్రూ తీసుకున్ననిర్ణయాలు, భారీ ప్రాజెక్టుల రూపకల్పన, ఐఐటీ, ఐఐఎంల ఏర్పాటు వంటి అంశాలను కళ్ళకు కట్టినట్టు కళాకారులు చూపడంతో వేడుకలకు హాజరైన వారు ఆసక్తిగా తిలకించారు. కార్యక్రమంలో పాల్గొన్న టీజీఐఐసీ చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, జగ్గారెడ్డి కుమారుడు భరత్ సాయిరెడ్డి, సీడీసీ చైర్మన్ రాంరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నేతలు తోపాజి అనంత కిషన్, ఆంజనేయులు, కూన సంతోష్, రఘురామగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# యజమాన్యం మొండి వైఖరి విడనాడాలి

## సి ఐ టి యు రాష్ట్ర కమిటీ సభ్యులు కే.రాజయ్య హెచ్చరిక..



**జిన్నారం మేజర్ న్యూస్:**

సిఐటియు ఆధ్వర్యంలో కాజిపల్లిలోని శ్రీరామ్ క్లోరో కెమ్ పరిశ్రమ వద్ద ధర్నా చేయడం జరిగినది పరిశ్రమలో అకారణంగా సస్పెండ్లను, బదిలీలను వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ ఈ ధర్నా జరిగింది.ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు కే.రాజయ్య మాట్లాడుతూ శ్రీరామ క్లోరో కెమ్ కంపెనీ యజమాన్యం మొండివైఖరి అవలంబిస్తుందని ఆయన దుయ్యపట్టారు.ఈ పరిశ్రమ యజమాన్యం కార్మిక వ్యతిరేక చర్యలకు పాల్పడుతుందని ఆయన అన్నారు. యూనియన్ పెట్టారనే కక్షతో కార్మికులపై లేనిపోని అన్ని ఆరోపణలు చేస్తూ రకరకాలుగా వేధింపులకు గురిచేస్తుందని, బెదిరింపులకు పాల్పడుతుందని, భయభ్రాంతులకు గురిచేస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు, గత పది నెలల నుంచి యజమాన్యం మొండి వైఖరి అవలంబిస్తుందని, తన వైఖరి మార్చుకోవాలని ఆయన హెచ్చరించారు, లేకపోతే పెద్ద ఎత్తున పరిశ్రమ దగ్గర ఆందోళన చేస్తామని, పోరాటం చేస్తామని ఆయన అన్నారు. యూనియన్ పెట్టు కున్నారు అనే కక్షతో కొద్ది మందిని సస్పెండ్ చేయడం , ఆంధ్రప్రదేశ్లోని విశాఖపట్నంలో గల ప్లాంట్ కు బదిలీ చేయడం దుర్మార్గమని ఆయన అన్నారు, వీటిని వెంటనే ఎత్తివేయాలని ఆయన డిమాండ్ చేశారు. యజమాన్యం చేస్తున్న వాదనలు తప్పుడు వాదనలని ఆయన అన్నారు పరిశ్రమ పరిస్థితి బాగాలేదని యజమాన్యం కుంటి సాకులు చెప్తుందని ఆయన అన్నారు. యజమాని చెప్పే సాకులు ఒక్క యూనియన్ కే వర్తిస్తాయ అనీ ఆయన ప్రశ్నించారు, మనసులో ఒకటి పెట్టుకొని బయట ఒక రకంగా వ్యవహరిస్తుందని ఆయన అన్నారు. పరిశ్రమలో పది నెలల నుంచి వేతనం ఒప్పందం చేయలేదని, వెంటనే వేతన ఒప్పందం చేయాలని ఆయన డిమాండ్ చేశారు, పరిశ్రమంలోని కార్మికులంతా ఐక్యంగా ఉద్యమించాలని, ఆయన కార్మికులకు విజ్ఞప్తి చేశారు, సంగారెడ్డి లో డీసీఎల్ దగ్గర ఏర్పాటు చేసిన సమావేశానికి వచ్చి చెప్పిన వాటిని అమలు చేయడం లేదని ఆయన అన్నారు. అక్కడ ఒకటి చెప్పడం, ఇక్కడ పరిశ్రమ దగ్గర ఒకటి అమలు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు, కార్మిక చట్టాలను తప్పకుండా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు, కార్మిక చట్టాలను అమలు చేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో క్లస్టర్ నాయకులు వెంకటేశ్వర్లు, ఫకిం, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# బహిరంగ ప్రదేశాల్లో వ్యర్థాల డ్రమ్ములు పారబోత

**జిన్నారం మేజర్ న్యూస్:**



ప్రజలు తిరిగే బహిరంగ ప్రదేశాల్లోనే పరిశ్రమ యాజమాన్యాలు ఘణ వ్యర్థాల ను పారబోయడం పై స్థానికంగా ఆగ్రహం వ్యక్తం అవుతుంది. బొల్లారం పారిశ్రామిక వాడలోని హేమర్ పరిశ్రమ యాజమాన్యం నిబంధనలను ఉల్లంఘిస్తూ రహదారి పక్కనే జనావా సాలు తిరిగే ప్రదేశంలో వ్యర్థాల డ్రమ్ములను తీసుకొచ్చి పారబోయడం కలకలం రేపింది. ఈ మేరకు పారిశ్రామిక వాడ ప్రజలు పరిశ్రమ తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పిసిబి అధికారులు ఇలాంటి సంఘటన జరగకుండా ఇప్పటికైనా పీసీపీ యంత్రాంగం సదరు పరిశ్రమపై కఠిన చర్యలు తీసుకోవాలని పారిశ్రామిక వాడ ప్రజలు కోరుతున్నారు.

## ఇందిరమ్మ ఇల్లు ప్రారంభం

**జిన్నారం మేజర్ న్యూస్:**



జిన్నారం మున్సిపల్ పరిధిలోని సోలక్ పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తిరుపతి ముఖ్యఅతిథిగా పాల్గొని ఎమ్మార్వో దేవదాస్ తో కలిసి ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పేద ప్రజల కోసం నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లను లబ్ధిదారులకు అందించడం జరిగిందన్నారు.అర్హులైన లబ్ధిదారులను గుర్తించి ఇళ్ల నిర్మాణాలను ప్రభుత్వమే చేపడుతుందని ఈ అవకాశాన్ని లబ్ధిదారులు ఇంటికల తో సహకారం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు అధికారులను సన్మానించారు. కార్యక్రమంలో ఎస్సై హనుమంతు, ఇంజనీరింగ్ అధికారులు, కార్యదర్శులు, మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ గంగు రమేష్, మాజీ ఎంపిటిసిలు, ఆయా పార్టీల నాయకులు ,లబ్ధిదారులు పాల్గొన్నారు.

# అక్షరమాల కార్యక్రమంపై శిక్షణ

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**



డ్వాక్రా సంఘాల ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చేందుకు చేపట్టిన ఉల్లాస్అమ్మకు అక్షరమాల కార్యక్రమం విజయవంతం కొరకు శనివారం నాడు రాయికోడ్ మండల కేంద్రమైన రాయికోడ్ లోని ఐకేపీ భవనంలో మండల వివోఏలు,వివోలు,ఓబీ లకు రాష్ట్ర సీనియర్ సీఆర్పీ లచే ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు,ఈ సందర్భంగా రాష్ట్ర సీనియర్ సీఆర్పీ కృష్ణవేణి మాట్లాడుతూ మన సంఘాల ద్వారా నిరక్షరాస్యులను గుర్తించి వారిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దలని ఈ బాధ్యత ప్రతి గ్రామంలోని వివోఏలు,వివోలు,ఓబీ లు తీసుకోవాలని అలాగే ఏపీఎం,సీసీలు వారికి సలహాలు సూచనలు ఇస్తూ ఉల్లాస్అమ్మకు అక్షరమాల కార్యక్రమం విజయవంతం చేయాలని సూచించారు.ఈ యొక్క కార్యక్రమంలో ఏపీఎం బాలకృష్ణ,సీసీలు విద్యరాణి,యాదగిరి,శ్రీనివాస్ రెడ్డి,పద్మ ,శివయ్య,ఎస్ఎన్ అంజయ్య, అకౌంటెంట్ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మరణం

**కుకునూరుపల్లి/మేజర్ న్యూస్**

.రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన ఘటన కుకునూరుపల్లి మండల కేంద్రంలో శనివారం చోటుచేసుకుంది. ఎస్ఐ. శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం కుకునూరుపల్లి మండల కేంద్రానికి చెందిన న్యాలపోగుల నాగరాజు తండ్రి రాములు, (30) వృత్తి మంగలి రోజులాగే సెలూన్ షాప్ ఓపెన్ చేద్దామని యాక్టివా వెహికల్ తీసుకొని రామాలయ కమాన్ వద్ద యూటర్న్ చేస్తున్న క్రమంలో సిద్దిపేట డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు,సిద్దిపేట నుండి సికింద్రాబాద్ వెళ్తున్న బస్సు, డ్రైవర్ అతివేగంగా అజాగ్రత్తతో యాక్టివాను బలంగా ఢీ కొట్టింది. నాగరాజు కు తలకు బలమైన గాయాలు అయ్యి అక్కడికక్కడే మృతి చెందాడు.108 అంబులెన్స్ సాయంతో గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతునికి భార్య పుణ్యవతి (27)సం,కూతురు దీప్తి (6)కొడుకు ధ్రువన్(4) ఉన్నారు. గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు.

# గ్రంథాలయ వారోత్సవం సందర్భంగా పుస్తక ప్రదర్శన.

**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి**



జిల్లా గ్రంథాలయ సంస్థ, సంగారెడ్డి యందు 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు శనివారం నాడు జిల్లా గ్రంథాలయ సంస్థ, అధ్యక్షులు మరియు కార్యదర్శి అధ్వర్యంలో బాలల దినోత్సవం సందర్భంగా శనివారం వాడు పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేయడం జరిగింది. ముఖ్య అతిదిగా రిటైర్డ్ ఉద్యోగుల సంఘం మాజీ అధ్యక్షుడు అంజయ్య హాజరయ్యారు. వారు మాట్లాడుతూ గ్రంథాలయాలలో పూర్వము నుండి నేటి వరకు పుస్తకాల ప్రాముఖ్యత, లభ్యత, ఉపయోగం, పఠన ఆసక్తి, ఒక పుస్తకానికి ఉండే ప్రాధాన్యత గురించి సమీక్ష వంటి అంశాలను వ్యక్త పరచడం జరిగింది. పుస్తక ప్రదర్శనలో బహు భాషా పుస్తకాలు అనగా తెలుగు,ఆంగ్లం, ఉర్దూ,హిందీ, తో పాటు దాతలు బహుకరించిన పోటీ పరీక్షల, సాహిత్యం, ఆయుర్వేదం,న్యాయ సంబందిత పుస్తకాలు ఉంచబడినవి వాటిని గ్రంథాలయ అధ్యక్షులు, పాఠకులు,సాహితీ మూర్తులు మరియు పాఠశాల బాల బాలికలు తిలకించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ పాఠకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు మరియు గ్రంథాలయ సిబ్బంది శ్రీనివాస్, ప్రశాంత్, శోబారాణి, వరలక్ష్మీ, సావిత్రి, కృష్ణమూర్తి, నాగరాజు, తదితరులు హాజరయ్యారు.



# పలువురు లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన నాయకులు

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని పిప్పడ్ పల్లి గ్రామంలోని పలువురు లబ్ధిదారులకు మంజూరు అయిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను శనివారం నాడు కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు బాలాజీ నర్సింలు సమక్షంలో మండల నాయకుల చేతులమీదుగా అందించడం జరిగింది. ఈయొక్క కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు



# స్వచ్ఛందంగా రోడ్డు మరమ్మత్తులు



**కొండాపూర్ మేజర్ న్యూస్**

కొండాపూర్ మండలంలోని గంగారం గ్రామ శివారులో జంగం వారి ఒడిక(బ్రిడ్జి) నిర్మాణం సంవత్సరాల క్రితమే సాంక్షన్ అయినప్పటికీ పనులు ప్రారంభం కాకపోవడంతో పరిస్థితి రోజురోజుకూ దారుణంగా మారుతోంది. గుంతలు, ఘాతుకులతో రహదారి ప్రయాణికులకు ప్రమాదకరంగా మారినా అధికారులు, ప్రజాప్రతినిధులు 'రేపు%-%ఎల్లుండి' అంటూ కాలం గడపడంతో సమస్య మరింత విషమించింది. వర్షాకాలంలో రహదారి కోతకు గురై బ్రిడ్జి పూర్తిగా ప్రమాదకరంగా మారడంతో తరచూ వాహన ప్రమాదాలు జరుగుతున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారుల నిర్లక్ష్యమా? లేక ప్రజాప్రతినిధుల పనితీరు లోపమా? అనే ప్రశ్నలు గ్రామంలో మళ్ళీ మిన్నంటుతున్నాయి. ఈ పరిస్థితిని మార్చేందుకు చిన్నా%-%పెద్దా తేడా లేకుండా గ్రామ యువత ముందుకొచ్చింది. స్వచ్ఛందంగా చందాలు సేకరించి, తాత్కాలికంగా బ్రిడ్జిపై మట్టి వేసి ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టారు. యువత సేవా కార్యక్రమం గ్రామానికి ఆదర్శంగా నిలిచింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి బ్రిడ్జి నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం.




**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి...**

మహిళా శిశు వయోవృద్ధులు దివ్యాంగుల ట్రాన్స్ జెండర్ శాఖ ఆధ్వర్యంలో శనివారం అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం లో భాగంగా శనివారం సంగారెడ్డి జిల్లా సీనియర్ సిటిజెన్సీ వాగ్దాన్ కార్యక్రమం కొనసాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అదనపు కలెక్టర్ బి. చంద్రశేఖర్ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భముగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడారు... వృద్ధులు మన సమాజం యొక్కఅమూల్యమైన సంపద. వారి అనుభవం, జీవన జ్ఞానం భవితరాలకు దారి చూపే మార్గదర్శకం. స్థిరమైన ప్రగతికి సీనియర్ సిటిజెన్స్ యొక్క ఆలోచనా పటిమ, అనుభవం బలమైన ఆధారంగా నిలుస్తాయి అని , సమాజ అభివృద్ధి,కి తోడ్పడతాయని అన్నారు. భారతదేశంలో వృద్ధుల జనాభా శాతం నిరంతరం పెరుగుతున్నప్పటికీ, వారు ఎదుర్కొంటున్న కుటుంబ, ఆస్తి, ఆరోగ్య సంబంధిత సమస్యలు కూడా పెరుగుతున్నాయని పేర్కొన్నారు. ఆధునిక సమాజ మార్పులకు అనుగుణంగా కుటుంబ వ్యవస్థలు మారిపోవడం వల్ల వృద్ధులపై నిర్లక్ష్యం, ఒంటరితనం పెరుగుతున్నాయన్నారు. వృద్ధుల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చట్టాలు తీసుకురావడం, పెన్షన్ పథకాలు, ఆస్తి హక్కుల రక్షణ, వృద్ధాశ్రమాల ఏర్పాటు వంటి అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నదని తెలిపారు. కొంతమంది ఎన్జీవోలు కూడా వృద్ధుల కోసం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుండటం ప్రశంసనీయం అని అన్నారు. తల్లిదండ్రుల మరియు వయోవృద్ధుల పోషణ%-%సంక్షేమ చట్టం గురించి ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలని సూచించారు. వృద్ధుల సంరక్షణలో ఎక్కడైనా సమస్యలు ఉంటే మహిళా%-%శిశు సంక్షేమ అధికారులకు ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. జిల్లా సంక్షేమ అధికారి కే. లలిత కుమారి మాట్లాడుతూ తల్లిదండ్రులను మానసికంగా లేదా శారీరకంగా వేధించే ఘటనలు ఉంటే లిటోల్‌ఫ్రీ నంబర్ 14567కు కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చని చెప్పారు. వచ్చిన ఫిర్యాదులను స్వీకరించి కౌన్సిలింగ్ ద్వారా సమస్య పరిష్కారం దిశగా శాఖ చర్యలు తీసుకుంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా వైద్య అధికారి డాక్టర్ వసంత రావు , డాక్టర్, నాగ నిర్మల ,ప్రోగ్రాం ఆఫీసర్ మదర్ అండ్ చైల్డ్ కేర్ డాక్టర్ శశాంక్, ప్రోగ్రామ్ ఆఫీసర్ ఇమ్యునైజేషన్ అండ్ వ్యాక్సిన్, యూత్ అండ్ స్పోర్ట్స్ వెల్ఫేర్ ఆఫీసర్ కాసిం బేగ్, డి ఆర్ డి ఓ పెన్షన్ విభాగం షహవర్ బేగం , బాలల సంరక్షణ అధికారి రత్నం, వయోవృద్ధులు దివ్యాంగులు శాఖ సీనియర్ అసిస్టెంట్ వెంకటేశం, ఫీల్డ్ రెస్పాన్స్ అధికారి సతీష్, మహిళా సాధికారత సమన్వయకర్త పల్లవి కమ్యూనిటీ ఎడ్యుకేటర్ ఉమెరా సహిష్ట, తదితర శాఖ అధికారులు పాల్గొన్నారు.

# పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో కార్తీక వనభోజనాలు

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**



సంగారెడ్డిలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వనభోజన కార్యక్రమం ఉత్సాహంగా జరిగింది. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే తనయుడు BRS పార్టీ రాష్ట్ర నాయకులు చింత సాయినాథ్ హాజరయ్యారు. పద్మశాలి బంధువులు, సంఘ పెద్దలను చింత సాయినాథ్ ఆప్యాయంగా పలకరిచారు...కార్యక్రమంలో పాల్గొన్న మహిళలకు, పెద్దలకు, యువతకు ధన్యవాదాలు తెలుపుతూ.. సంఘ ఐక్యతను మరింత బలోపేతం చేయాలని అయన సూచించారు...ఈ సందర్భంగా పద్మశాలి సంఘ ప్రతినిధులు చింతసాయినాథ్ ని సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు... అటల కార్యక్రమాలతో వనభోజన వేడుక సందడిగా ముగిసింది...

# అయ్యప్ప స్వామి మహా పడిపూజ ఘనంగా నిర్వహణ...



**అమీన్ పూర్ మేజర్ న్యూస్**

అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ ఘనంగా నిర్వహించారు. కన్నస్వామి ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటుచేసిన మహా పడిపూజకు ముఖ్య అతిథిగా మున్సిపల్ మాజీ చైర్మన్ పాండురంగారెడ్డి హాజరయ్యారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రత్యేక పూజ విధానంతో ఆలయ ప్రాంగణం భక్తి మాయంగా మారింది. వేద మంత్రోచ్చారణల మధ్య పూజలు వైభవంగా నిర్వహించారు. అయ్యప్ప స్వామికి నైవేద్యాలు ప్రత్యేక అర్చనలతో మహోత్సవం జరిగింది. మహా పడిపూజను వీక్షించేందుకు పట్టణంలోని స్వాములు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# సైదాపూర్ లో స్థానిక సమరానికి సై

**కొండాపూర్ మేజర్ న్యూస్**



కొండాపూర్ మండలంలోని సైదాపూర్ గ్రామంలో త్వరలో జరగబోయే సర్పంచ్ ఎన్నికలు ప్రధాన ఆకర్షణగా మారాయి. సుమారు 1500 ఓట్లు కలిగిన సైదాపూర్ మధిరతాండా గ్రామపంచాయతీలో ఈసారి గౌడ్స్ మధ్యే ప్రధాన పోరు నెలకొననుంది. గతంలో రెండు సార్లు రామ గౌడ్%-%వంశీధర్ గౌడ్ మధ్య హెూరాహెూరీగా జరిగిన పోరులో మొదట రామ గౌడ్, రెండవసారి వంశీధర్ గౌడ్ విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈసారి రిజర్వేషన్ జనరల్ మహిళ కేటగిరీలో ఉండడంతో మళ్లీ ఇదే కుటుంబాల మధ్య పోటీ తథ్యమని గ్రామస్థులు చెబుతున్నారు. రామ గౌడ్ కుటుంబం గ్రామంలో రాజకీయ నేపథ్యం కలిగిన కుటుంబం. మల్ల గౌడ్ సర్పంచ్, జడ్పీటీసీ, మార్కెట్ కమిటీ చైర్మన్‌గా పనిచేసి గ్రామ అభివృద్ధికి విశేషంగా సేవలందించారు. రామ గౌడ్ కూడా సర్పంచ్‌గా గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడంతో రైతుల యువత గ్రామ ప్రజల్లో మంచి గుర్తింపు సంపాదించారు. గత ఎన్నికల్లో గెలిచి సర్పంచ్‌గా పనిచేసిన వంశీధర్ గౌడ్ కూడా గ్రామాభివృద్ధికి కృషి చేశారు ఈసారి ఎవరిని గ్రామస్తులు ఆశీర్వదిస్తారు? రామ గౌడ్ సాంప్రదాయ విజయాన్ని కొనసాగిస్తారా? లేక వంశీధర్ గౌడ్ మరోసారి ప్రజాదరణను నిలబెట్టుకుంటారా? ఎన్నికల వాతావరణం సైదాపూర్‌లో ఆసక్తికరంగా మారింది. ఎన్నికలు ప్రకటించే వరకు గ్రామ రాజకీయాలు సందడి చేయనున్నట్లు కనిపిస్తోంది.

# సిఐటియు జిల్లా నాలుగవ మహాసభలను జయప్రదం చేయండి

**కొండపాక మేజర్ న్యూస్.....**

సిద్దిపేట జిల్లాలో నిర్వహించే సిఐటియు నాలుగో మహాసభను జయప్రదం చేయాలని సిద్దిపేట జిల్లా సిఐటియు కమిటీ సభ్యులు అమ్ముల బాల్ నరసయ్య తెలిపారు ఈనెల 16వ తేదీన నిర్వహిస్తారని ఉద్యోగ కార్మికుల హక్కుల కోసం అమరవీరుల పోరాటాలు నిర్వహిస్తుందని ఈ సభకు భారీ ఎత్తున సిఐటియు నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు ఈ సమావేశానికి రాష్ట్ర జిల్లా స్థాయి నాయకులు వచ్చి వారి అమూల్యమైన సందేశాన్ని అందిస్తారని కార్మికుల పట్ల కేంద్ర రాష్ట్రాల ప్రభుత్వాలు అవలంబిస్తున్న వ్యతిరేక లను ఎండగట్టే విధంగా చూడాలని అన్నారు

# గ్రామానికి రోడ్లు,అభివృద్ధి పనులు చేపట్టాలి



**దుబ్బాక మేజర్ న్యూస్:...**

దుబ్బాక నియోజక వర్గంలో మిరుదొడ్డి మండల పరిధిలోని మారుముల గ్రామమైన అందే గ్రామ ఊరుకు మూడు వైపులా ఉన్న రోడ్లు గుంతలుగా మారాయని అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రమాదాల నుండి తమను కాపాడాలని దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభకర్ రెడ్డి ని కలిసి వినతిపత్రం అందజేశారు.గత ఇరవై సంవత్సరాల కాలములో వేసిన అందె మిరుదొడ్డి పంచాయతీ రాజ్ రోడ్డు పూర్తిగా ధ్వంసము అయ్యాయని గ్రామంలోని అందే నుండి మిరుదొడ్డి వరకు గుంతలు పడి కంకర తెలీ పాఠశాలలకు కళాశాలలకు వెళ్లే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని రైతులు ఆరుగాలం చేసి పండించిన పంటలు మార్కెట్ లో అమ్ముకుందామని వెళ్ళితే అనేక రోడ్డు ప్రమాదల బారిన పడుతూ ఉన్నామని వారికి దృష్టికి తీసుకువచ్చారు,అందె గ్రామానికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో వేసిన రోడ్ల తప్ప తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక మా తలరాతలు గాని మా గ్రామ అభివృద్ధి గాని నోచుకోలేదని అన్నారు. కనీసం ఈ ప్రభుత్వాన్ని కైనా మా గోడును తెలియజేసి మా ఊరికి రోడ్లు వేయించి రవాణా సదుపాయం బస్సులు సికింద్రాబాద్ కి వేసే దిశగా మాకు సహకరించాలని మిరుదొడ్డి మండల పరిసర ప్రాంతలలో రైతులు పండించిన కూరగాయల విక్రయకేంద్రాన్ని ఏర్పాటు చేయాలనీ కోరారు.స్పందించిన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి రోడ్లు వేయించే బాధ్యత తీసుకుంటామని సదరు పంచాయతీ రాజ్ డి ఈ ఈ కి ఫోన్ చేసి రోడ్ ఎస్టిమేషన్ పంపాలని కోరారు. రోడ్డు వేసే భాద్యత డిపో మేనేజర్ తో మాట్లాడి పాఠశాల కళాశాల విద్యార్థులకు, బస్సు సౌకర్యం రవాణా సదుపాయాలు కల్పిస్తామని ఆ దిశగా ప్రభుత్వంతో మాట్లాడి న్యాయం జరిగేటట్టు చూస్తామని అన్నారు. ఈ కార్యక్రమం లో జే ఏ సి కన్వీనర్ వారల రాజు కుమార్ అందె ప్రవీణ్ నర్సింహా రెడ్డి సతీష్ పర్శరాములు తరుణ్ కుమార్ అఖిల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి

**కొండాపూర్ మేజర్ న్యూస్**



స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ చట్టబద్ధంగా అమల్లోకి వచ్చిన తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలనే డిమాండ్‌ను రాష్ట్ర బీసీ యువత ప్రధాన కార్యదర్శి సిరిగిరి కృష్ణమూర్తి తెలిపారు. కామారెడ్డిలో , కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలనే ప్రభుత్వ నిర్ణయం ఆలస్యమవుతున్నందుకు ఆవేదన వ్యక్తం చేశారు.హైకోర్టు 50% కంటే ఎక్కువ రిజర్వేషన్లపై స్టే ఇవ్వడంతో స్థానిక సంస్థల ఎన్నికలు నిలిచిపోయిన నేపథ్యంలో, చట్టబద్ధ ప్రక్రియ పూర్తి చేసి, నైంత్ షెడ్యూల్‌లో చట్టాన్ని చేర్చేలా కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు రాష్ట్రంలోని అన్ని పార్టీలు, బీసీ సంఘాలు ఏకతాటిపైకి రావాలని కృష్ణమూర్తి పిలుపునిచ్చారు. బీసీల ఉద్యమమే రాష్ట్రంలో సమాన ప్రాతినిధ్యం సాధించేందుకు దారి తీస్తుందని, 42 శాతం రిజర్వేషన్ అమలు చేసి వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరుచుకోవాలి



## రాజగోపాలపేట ఎస్ఐ

**మేజర్ న్యూస్, నంగునూరు:-**

విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఏర్పరుచుకుని దాన్ని సాధించడానికి కృషి చేయాలని రాజగోపాలపేట పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ టి.వివేక్ అన్నారు. సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం రాజగోపాలపేటలోని సిద్ధిపేట ప్రభుత్వ పాలిటెక్నిక్ లో శనివారం ఫ్రెషర్స్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్సై టి. వివేక్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులకు కెరీర్ కు సంబంధించి పలు సూచనలు చేసారు. విద్యార్థులు క్రమశిక్షణతో ఎంచుకున్న లక్ష్యాన్ని చేరుకునేందుకు కృషి చేయాలని తెలిపారు. పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ అలుగోజు గోవర్ధన్ మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి సృజన టెక్ ఫెస్ట్ లో మొదటి స్థానం సాధించారని చెప్పారు. జిల్లా, రాష్ట్ర స్థాయి పాలిటెక్నిక్ క్రీడా పోటీలలో పతకాలు సాధించారని తెలిపారు. భవిష్యత్ లో విద్యార్థులు అన్ని రంగాలలో రాణించి పాలిటెక్నిక్ ను రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలపాలని అన్నారు. కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగం అధిపతి అభినవ్ మాట్లాడుతూ కొత్తగా కళాశాలలో ప్రవేశం పొందిన విద్యార్థులు ఎదురయ్యే సమస్యలను ధైర్యంగా ఎదుర్కోవాలన్నారు. విద్యార్థుల సలహాదారుడు పాతూరి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ఫ్రెషర్స్ డే నిర్వహించడం ద్వారా విద్యార్థుల మధ్య సమన్వయం కుదురుతుందన్నారు. ఇది వారికి నిజ జీవితంలో ఎంతో ఉపయుక్తంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల అధిపతులు రాజు, షహబాజ్, పరిపాలనాధికారి రాజేశ్, సీనియర్ ఉపన్యాసకులు రామకృష్ణ, జ్యోతి, విజయకుమార్, శ్రీనివాస్, రాజమౌళి, కవిత, వైదేహి, లైబ్రరియన్ మధుబాబు, కమల్ అహ్మద్, దీపిక, నవీన్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదాల నివారణకు కొడకొండ ప్రధానోపాధ్యాయులు.

**గజ్వేల్ మేజర్ న్యూస్**



కొడకండ్ల ప్రాథమిక పాఠశాల ముందు రాయవరం రోడ్డుపై తరచుగా జరుగుతున్న విపరీతమైన ప్రమాదాల గురించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధునాల శ్రీనివాస్ సిద్ధిపేట కమిషనర్ విజయ్‌కుమార్ సమాచారం అందించారు.ఈ విషయాన్ని వెంటనే గమనించిన కమిషనర్ పాఠశాల పాయింట్ వద్దకు చేరుకొని పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించారు. రాకపోకలు ఎక్కువగా ఉండే ఈ ప్రాంతంలో చిన్నపిల్లల భద్రత దృష్ట్యా తక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరాన్ని గుర్తించారు.కమిషనర్ సంబంధిత అధికారులకు రోడ్డు భద్రతా చర్యలను బలపరచాలని, వేగ పరిమితి బోర్డులు, హెచ్చరిక సూచికలు, స్థాపర్స్ ను ఏర్పాటు చేయాలని మరియు ట్రాఫిక్ సిబ్బంది నియమించాలని ఆదేశించారు. ఉదయం పాఠశాల సమయంలో మరియు పాఠశాల వదిలే సమయంలో ఒక కానిస్టేబుల్ పెట్టాలని సూచించారు.అదేవిధంగా స్థానిక ప్రజలు, తల్లిదండ్రులు మరియు పాఠశాల సిబ్బంది పిల్లల భద్రతపై జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.పిల్లల ప్రాణభద్రత కోసం చూపిన స్పందనను ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ గ్రామస్తులు అభినందించారు.

# ఘనంగా బీర్సా ముండా జయంతి వేడుకలు

**మద్దూర్/దూళ్మిట్ట,మేజర్ న్యూస్....**

దూళ్మిట్ట మండలంలోని కొండాపూర్ గ్రామ రైతు వేదికలో స్వాతంత్ర్య సమరయోధుడు బీర్సా ముండా 150 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బీర్సా ముండా చిత్రపటానికి దూళ్మిట్ట మండలం ఎంపీడీవో వీర రాజు పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ప్రత్యేక గ్రామసభలో ఎంపీడీవో మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలో బీర్సా ముండా చేసిన పోరాటాలు మరువలేనివన్నారు. బీర్సా ముండా పోరాటాలు భవిష్యత్ పోరాటాలకు స్ఫూర్తిగా నిలుస్తాయి అన్నారు. గిరిజనులు బీర్సా ముండా ను తమ ఆరాధ్య దైవంగా నేటికీ కొలవడం జరుగుతుందన్నారు. గిరిజనులు తమ పిల్లలకు మంచి విద్యను అందించాలని సూచించారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో విద్యార్థులు ఉద్యోగులు తమ ఆట పాటలతో సందడి చేశారు. కార్యక్రమంలో ఎంఈఓ మీనాంజనేయులు, ఎంపీ ఓ మాధవ్ జాదవ్, ఐసిడిఎస్ సూపర్వైజర్ రేణుక, ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు మహేందర్, శ్రీకాంత్ రెడ్డి, శ్రీనివాస్, సిద్దేశ్వర్, అనిత, మాధవి, ఏఈఓ అఖిల్, ఆశా కార్యకర్తలు అంగన్వాడీలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# వెంకటేశ్వర స్వామి దయతో సుభిక్షంగా ఉండాలి..

**దుబ్బాక మేజర్ న్యూస్:..**

వెంకటేశ్వర స్వామి కరుణా కటాక్షాలతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి వేడుకున్నారు.దుబ్బాక లో కార్తీక మాసం సందర్భంగా ఉత్పన్న ఏకాదశి సందర్భంగా దుబ్బాక లోని వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న అయన ప్రత్యేక పూజలు నిర్వహించారు.దుబ్బాక ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని అయన కోరుకున్నారు. భక్తులతో కలిసి అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్నారు.



# విద్యార్థుల భవిష్యత్తు గురువుల చేతుల్లోనే



## జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్

**మునిపల్లి, మేజర్ న్యూస్**

విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేర్చేది గురువుల చేతుల్లోనే ఉంటుందని జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ సూచించారు. శనివారంస్కౌటింగ్ మండలంలోని లింగంపల్లి గురుకుల పాఠశాలలో గత ఆరు రోజుల నుంచి నిర్వహిస్తున్న స్కౌట్స్,గైడ్స్ అవగాహన సదస్సులో భాగంగా జిల్లా అదనపు కలెక్టర్ పాల్గొని వారిని ఉద్దేశించి ప్రసంగించారు. స్కౌటింగ్, గైడ్స్ స్కౌటింగ్ కార్యక్రమన్ని భారత్ లో యువతకు క్రమశిక్షణ,సామాజిక సేవ, వ్యక్తిత్వ వికాసంకై, ( స్కౌటింగ్-1909), (గైడింగ్- 1911)లో భారత్లో స్థాపించినట్లు తెలిపారు. విద్యార్థులు కూడిన క్రమశిక్షణతో కలిసి మెలిసి ఉన్నప్పుడే ఉన్నత శిఖరాలకు దగ్గరవుతారన్నారు.విద్యార్థులను ఉపాధ్యాయులు క్రమశిక్షణ వైపు ముందుకు తీసుకుపోవాలని సూచించారు. స్కౌటింగ్, గైడ్స్ శిక్షణ తరగతుల్లో సంగారెడ్డి జిల్లాలోని(45)ప్రభుత్వ పాఠశాలలకు సంబందించిన పాఠశాలలు,మోడల్ స్కూల్స్,కేజీవీబీ పాఠశాలలకు సంబంధించి ఉపాధ్యాయులు, పీఈటీలు పాల్గొన్న వారు మీ..మీ పాఠశాలలో విద్యార్థులను ఎంపిక చేసుకున్న వారిని ఉన్నత శిఖరాలకు చేర్చేలా ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. సమావేశంలో లింగంపల్లి గురుకుల పాఠశాల విద్యార్థులు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలను జిల్లా అదనపు కలెక్టర్ అభినందించి చిన్నారులకు బహుమతులను అందించారు. స్కౌటింగ్, గైడ్స్ ట్రైనింగ్ లీడర్ భారతమాత పాడిన పాటను జిల్లా అదనపు కలెక్టర్ అభినందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు, ఎంఈఓ భీమ్ సింగ్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు సూరాభి చైతన్య, అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఘనంగా బాలల దినోత్సవం

**పుల్కల్ మేజర్ న్యూస్**



పుల్కల్ మండల కేంద్రంలోని కింగ్ జియోన్ టాలెంట్ ప్రవేట్ పాఠశాల యందు బాలల దినోత్సవం ఘనంగా జరిగింది సాంస్కృతిక కార్యక్రమాలు వివిధ రకాల ఆటపాటలతో పిల్లలు బాలల దినోత్సవం సంతోషంగా జరుపుకున్నారు క్లాస్ రూమ్ లో ఉపాధ్యాయులుగా చిన్నపిల్లలు వారి సహ విద్యార్థులకు బోధన చేస్తుంటే ఎంతో చూడముచ్చటగా అనిపించింది విద్యార్థుల తల్లిదండ్రులు వారి ఆటపాటలను చూసి ఎంతో సంతోషాన్ని వ్యక్తపరచారు గత 15 సంవత్సరాల నుంచి పుల్కల్ మండల కేంద్రంలో ప్రవేట్ పాఠశాల నడిపిస్తున్న ప్రిన్సిపల్ జేమ్స్ ను గ్రామస్తులు అభినందించారు ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



# మున్సిపాలిటీ అభివృద్ధికి మంజూరైన నిధులు...

## పెండింగ్ లో ఉన్న రూ.15 కోట్ల నిధులు మంజూరు చేసినందుకు... సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన దుబ్బాక శాసనసభ్యులు



**దుబ్బాక మేజర్ న్యూస్:...**

దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోనిలోని ఉన్న 20 వార్డులలో ఉన్న సమస్యలను పరిష్కరించడానికి ఇటీవలి రాష్ట్ర ప్రభుత్వం రూ.15 కోట్ల నిధులు మంజూరు చేసిందని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అయితే కొద్ది రోజులుగా ప్రభుత్వం మంజూరు చేసిన నిధులు పెండింగ్లో ఉన్నందున సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పెండింగ్లో ఉన్న నిధులను మంజూరు చేయించడం జరిగిందన్నారు. 20 వార్డులలో డ్రెయినేజీ వ్యవస్థ సమస్యలను పరిష్కరించడానికి ప్రతి వార్డుకు రూ.50 లక్షలు మంజూరు చేయడం జరిగిందన్నారు. మంజూరు చేసిన నిధులతో స్థానిక మాజీ కౌన్సిలర్లు వార్డులో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు.దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని రామసముద్రం చెరువు కట్ట పెద్ద చెరువు కట్ట ఏదుల్లా చెరువు కట్ట లను సుందరీకరణం తీర్చిదిద్దేందుకు 5,5 కోట్లు మంజూరయ్యాయి అన్నారు. త్వరలోనే డీ పీ ఆర్ తయారు చేసి టెండర్లు వేయాలని మున్సిపల్ కమిషనర్ కు ఆదేశాలు ఇచ్చామని తెలిపారు. అదేవిధంగా ధర్మాజీపేట ఊరిలో నుంచి చేరువాపూర్ వెళ్లే బీట్ రోడ్డు కు రూ.4 కోట్లు మంజూరయ్యాయని..దుబ్బాక నియోజకవర్గం పరిధిలోని రోడ్లు పూర్తిగా డ్యామేజ్ కావడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.డ్యామేజ్ అయిన రహదారుల మరమ్మత్తుల కొరకు అధికారుల దృష్టికి మంత్రుల దృష్టికి తీసుకెళ్లిన ఇప్పటివరకు కూడా మరమ్మతులు చేపట్టలేదని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పంచాయతీ రోడ్లు,ఆర్.అండ్. బీ రోడ్లు పూర్తిచేయాలని డిమాండ్ చేయడం జరిగిందని తెలిపారు.

# రక్తదాన శిబిరం.

**వట్టిపల్లి, సూర్య మేజర్ న్యూస్.**

వట్టిపల్లి మండల కేంద్రంలో ,సహారా ఇన్ క్లూసివ్ రూరల్ హెల్త్ సెంటర్ వారి ఆధ్వర్యంలో ,శనివారం నాడు రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినారు. శిబిరాన్ని సహారా ఎన్ జిఒ,డైరెక్టర్( మఠం శంకర్) ప్రారంభించినారు .శంకర్ మాట్లాడుతూ! పూర్వకాలంలో అన్నదానం, విద్యాదానం ను మించిన దానం లేదనే వారు. అన్నదానం, విద్యాదానం తో పాటు రక్తదానం చాలా గొప్పది అన్నారు. రక్తదానం మనిషి చేయగలిగిన అత్యున్నత సేవలో ఒకటని, రక్తదానం ఒకరికి ప్రాణదానం చేసిన పుణ్యం లభిస్తుందన్నారు. ఆరోగ్యవంతులు, స్త్రీ ,పురుష బేధం లేకుండా ,సంవత్సరంలో కనీసం ఒకసారి రక్తదానం చేయాలన్నారు. రక్తదానం చేస్తే ఆరోగ్యం క్షీనిస్తుందనేటిది ఒక అపోహ .వివిధ గ్రామాల 20 మంది యువకులు ముందుకు వచ్చి, ఉత్సాహంగా, స్వచ్ఛందంగా రక్తదానం చేయడం మెచ్చుకోదగ్గ విషయం. వట్టిపల్లి కేంద్రంలో సహారా ఇన్ క్లూసివ్ రూరల్ హెల్త్ సెంటర్ ఏర్పాటు చేయడం పేదలకు ఒక వరం. ఈ కార్యక్రమంలో మఠం శంకర్ తో పాటు ,డాక్టర్ మధుసూదన్ రెడ్డి, ఆరోగ్య సిబ్బంది, వాలంటీర్లు, నాయకులు, రక్తదాన కర్తలు పాల్గొన్నారు.

# ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చూస్తాం

**న్యాల్కల్, మేజర్ న్యూస్ :**

ఆర్టీసీ ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చూస్తామని నారాయణఖేడ్ డిపో ఆర్టీసీ మేనేజర్ సాయి సుబ్రమణ్యం అన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రమైన న్యాల్కల్ ఆర్టీసీ బస్టాండ్ సమస్యలతో కొట్టమిట్టాడుతుందని మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన ప్రజలు నారాయణఖేడ్ డిపో మేనేజర్ సాయి సుబ్రమణ్యం దృష్టికి తీసుకెళ్లారు. దీంతో శనివారం నాడు ఆయన న్యాల్కల్ఆర్టీసీ డిపోను కస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు.ఈ సందర్భంగా బస్టాండ్ సమీపంలో ఉన్న పాన్ షాపు వల్ల ప్రయాణికులకు ఇబ్బందులకు తలెత్తితే వాటిని తీసి వేసి ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ముఖ్యంగా మహిళలకు మరుగుదొడ్లు ఉన్నప్పటికీ అంసపూర్తిగా ఉండడంతో ఇబ్బందులు పడుతున్నందున వాటికి వెంటనే మరమ్మతులు చేపట్టాలన్నారు. ఆయన వెంట డిపో సీఐ నర్సింలు, స్థానిక సహకార సంఘం చైర్మన్ సిద్దలింగయ్య స్వామి సతీష్ కులకర్ణి బక్కరెడ్డి యూనుస్ ఖాన్ తదితరులు ఉన్నారు.



# పేద ప్రజల సంక్షేమమే మా లక్ష్యం

**దుబ్బాక మేజర్ న్యూస్:...**



పేద ప్రజల అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దుబ్బాక నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన141మంది లబ్దిదారులకు సి ఏం అర్ ఎఫ్ చెక్కులను రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య తొ కలిసి ఎమ్మెల్యే అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఆపన్న హస్తంగా సి ఏం అర్ ఎఫ్ సహాయనిది ఎంతో పని చేస్తుందని అందరు సద్వినియోగం చేసుకోవాలని దరఖాస్తులు ఉంటే క్యాంప్ కార్యాలయయంలో అందజేయాలని కోరారు.

# మరిన్ని కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి...

## దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి అధికారులకు విజ్ఞప్తి



**దుబ్బాక మేజర్ న్యూస్:...**

నియోజక వర్గంలో మండలాల్లో మొక్క జొన్న కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. మిరుదొడ్డి మండల కేంద్రంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని శనివారం ఆయన పరిశీలించారు. జాలి యంత్రాలు పనిచేయడం లేదని ఇబ్బందికి గురవుతున్నామని వారం రోజులైనా ధాన్యం కొనుగోళ్లు జరగడం లేవని రైతులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. మార్కెట్లో సరైన సదుపాయాలు కల్పించాలని మార్కెట్ కమిటీ సిబ్బందిని ఎమ్మెల్యే ఆదేశించారు. మిరుదొడ్డి తొగుటలో మాత్రమే మొక్కజొన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలు కేంద్రాలు ఉండడంతో ధాన్యం మొత్తం ఇక్కడికి రావడంతో చాలా ఇబ్బంది ఎదురవుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దుబ్బాకలో దౌల్తాబాద్ లో మొక్కజొన్న దానిని కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. అలాగే మిరుదొడ్డిలో కూరగాయల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని ఒంటిమామిడి మార్కెట్ కమిటీ కార్యదర్శి రేవంతును ఆదేశించారు.

# సీఐటీయూ నాలుగో మహాసభలను జయప్రదం చేయండి



**మేజర్ న్యూస్, నంగునూరు:-**

సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఈ రోజు జరిగే సీఐటీయూ జిల్లా నాలుగవ మహాసభలను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా నాయకులు దాసరి ప్రశాంత్ కార్మిక వర్గానికి విజ్ఞప్తి చేశారు. శనివారం నంగునూరు హమాలీ సంఘం కార్యాలయంలో మాట్లాడుతూ కార్మికుల సంక్షేమం, హక్కుల కోసం నిరంతరం పోరాటం చేసే సంఘం సీఐటీయూ అని అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దుచేసి కార్మికుల హక్కులను కాలరాసే విధంగా ఉన్నటువంటి నాలుగు లేబర్ కోడ్ లను తీసుకురావడం వలన కార్మికులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరించడం వలన కార్మికులు అనేక పోరాటాలు, ఉద్యమాల వలన సాధించుకున్నటువంటి ట్రేడ్ యూనియన్ చట్టం, పారిశ్రామిక వివాదాల చట్టం, ఉద్యోగుల బీమా చట్టం, (ఈఎస్ఐ) ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్( పిఎఫ్) గ్రాడ్యుటి చెల్లింపుల చట్టం, బిల్డింగ్ వర్కర్స్ సంక్షేమం ,మోటార్ ట్రాన్స్పోర్ట్ కార్మికుల చట్టాలతో పాటు 29 రకాల కార్మికుల హక్కుల రక్షణ కోసం చేసినటువంటి చట్టాలను రద్దు చేయడము దుర్మార్గమని పేర్కొన్నారు. పనిగంటలను ఎనిమిది గంటల నుండి 12 గంటలకు పెంచడం కార్మికుల శ్రమ దోపిడి చేయడమేనని అన్నారు. ప్రభుత్వ రంగాన్ని కారు చౌకగా కార్పొరేట్ శక్తులకు అప్పజెప్తూ ,బడా పెట్టుబడుదారులకు కొమ్ముకాస్తు, పెట్టుబడుదారుల మెప్పు కోసమే బీజేపీ నరేంద్ర మోడీ ప్రభుత్వం ఈ చట్టాలను తయారు చేస్తుందని విమర్శించారు. కార్మికులకు కనీస వేతనం రూ. 26,000 లు ఇవ్వాలని ఉన్న దాని అమలు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఆరోపించారు. సమస్యల పరిష్కారం కోసం, కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేసే వరకు, కార్మికులను ఐక్యం చేసి సీఐటీయూ నిరంతరం పోరాటం చేస్తుందని ఆయన అన్నారు. ఆదివారం జరిగే సీఐటీయూ సిద్దిపేట జిల్లా నాలుగో మహాసభలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్లయ్య ,బాల్ రాజు, కనకరాజు ,మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి మెదక్ జిల్లా అథ్లెటిక్స్ జట్టుకు మేనేజర్ గా భారతి పి.డి

**పెద్ద శంకరంపేట మేజర్ న్యూస్**



ఈనెల 15 నుండి 17వ తేదీ వరకు పాఠశాల క్రీడా సమాఖ్య తెలంగాణ ఆధ్వర్యంలో జింఖానా గ్రౌండ్ సికింద్రాబాద్ లో జరగనున్న రాష్ట్రస్థాయి 14 సంవత్సరాల లోపు బాల బాలికల అథ్లెటిక్స్ పోటీలకు ఉమ్మడి మెదక్ జిల్లా జట్టుకు మేనేజర్ గా భారతి ఎంపికయ్యారు. పెద్ద శంకరంపేట జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల పి.డి గా విధులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నన్ను ఎంపిక చేసిన జిల్లా విద్యాధికారి శ్రీమతి %రూ%. విజయ మరియు సహకరించిన మెదక్ జిల్లా పాఠశాల క్రీడా సమాఖ్య కార్యనిర్వాహ కార్యదర్శి %=%.నాగరాజు మరియు ఎస్ జి ఎఫ్ మండల కార్యదర్శి హరీష్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# మండల ప్రజా పరిషత్ కార్యాలయాన్ని సందర్శించిన జడ్పీ సీఈఓ

**రామాయంపేట మేజర్ న్యూస్**

నిజాంపేట మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయాన్ని శనివారంజడ్పిసిఈఓ ఎల్లయ్య సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండల ఆఫీస్ సంబంధించిస్టాప్ రిజిస్టర్ పరిశీలించామని గ్రామంలో నూతనంగా ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకున్నటువంటి ఇండ్ల పురోగతి వివరాలను తెలుసుకున్నామన్నారు. ఆఫీసులో పనులు సక్రమంగా కొనసాగుతున్నాయని పనుల విషయంలో సంతృప్తి వ్యక్తం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజిరెడ్డి,ఇన్చార్జ్ ఎంపిఓ నరసింహారెడ్డి,ఎంపీడీవో సీనియర్ అసిస్టెంట్ వినయ్,కరీముల్లా, నర్సింలు,తదితరులు పాల్గొన్నారు.



# దుబ్బాక మున్సిపాలిటీకి 15 కోట్ల నిధుల మంజూరిపై హర్షం వ్యక్తం చేసిన బిఆర్ఎస్ నాయకులు...

**దుబ్బాక మేజర్ న్యూస్:**



దుబ్బాక మున్సిపాలిటీ అభివృద్ధి కొరకై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 15 కోట్ల నిధులు కేటాయించడంపై బి అర్ ఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు నిధుల మంజూరుకై అహర్నిశలు కృషిచేసిన దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి కి ధన్యవాదాలు తెలియజేశారు. రాజకీయాలను పార్టీలను ఎన్నికల వరకు మాత్రమే ఉంచి అభివృద్ధి విషయంలో అందరూ కలిసి ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు విడుదల చేసిన నిధులు వాపస్ పోవడం వల్ల దుబ్బాక ఇప్పటివరకు చాలా నష్టపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు, ఈ నిధులతో దుబ్బాక ను రాజకీయాలకు అతీతంగా అన్ని వార్డుల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని కోరుతున్నమన్నారు.



# ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం...

**దుబ్బాక మేజర్ న్యూస్:...**

దుబ్బాక మండల కేంద్రంలో దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి. ఆదేశాల మేరకు శనివారం రోజున దుబ్బాక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ మండలాల 48 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు 13,32,000/-రూపాయలు పంపిణీ చేసిన దుబ్బాక పట్టణ అధ్యక్షులు నర్మెట ఏసు రెడ్డి, మండల అధ్యక్షులు కొంగరి రవి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న నాయకులు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి ఆ భగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ప్రార్థించారు. సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరమని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కోకో లో రాష్ట్రస్థాయికి ఎంపికైన మనిషా

**కొండపాక మేజర్ న్యూస్....**

మండల పరిధిలోని సిరిసినగండ్ల ఉన్నత పాఠశాలలో చదువుతున్న ఎర్రోళ్ల మనిషా 12 సంవత్సరాలు అనే విద్యార్థిని కోకో ఆటలలో 18 సంవత్సరాల లోపు కేటగిరి చెందిన ఆటలలో పాల్గొనిరాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలిపారు ఇంత చిన్న అమ్మాయి రాష్ట్రస్థాయిలోడము పాఠశాలకు మాత్రమే కాకుండా గ్రామానికి వారి తల్లిదండ్రులకు ఉన్నత స్థానాన్ని పెంపొందిస్తుందని ఆయన అన్నారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెద్ద విట్టల్ ఉప్పలయ్య ఉపాధ్యాయ బృందం ఆమెను అభినందించారు మరిన్ని ఆటలలో పాల్గొని ఉన్నత స్థాయికి ఎదగాలని వారు తెలిపారు



# కొమ్ము కిషన్ మరణం తీరని లోటు



## దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి

తొగుట

: తెలంగాణ ఉద్యమ కారులు ఘనపూర్ కు చెందిన కొమ్ము కిషన్ అకాల మరణం బాధాకరమని, వారి కుటుంబానికి అండగా ఉంటామని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి గారు హామీ ఇచ్చారు ఘనపూర్ లో ఇటీవల మరణించిన కొమ్ము కిషన్ కుటుంబాన్ని ఆయన పరామర్శించారు టిఆర్ఎస్ పార్టీలో మొదటి నుండి పనిచేసిన కొమ్ము కిషన్ జైలుకు సైతం వెళ్ళాడు అని ఆయన గుర్తు చేశారు ఆయన మరణం టిఆర్ఎస్ పార్టీకి తీరని లోటని ఆయన పేర్కొన్నారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆర్థిక సాయం అందించారు వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.. అలాగే గణపూరులోని యాటెల్లి రాజును ఎమ్మెల్యే పరామర్శించారు ఇటీవల రాజు తండ్రి మరణించడంతో వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఇటీవల ప్రమాదానికి గురైన బీఆర్ఎస్ సీనియర్ కార్యకర్త మంగలి యాదగిరిని ఎమ్మెల్యే పరామర్శించారు.. అలాగే రాంపూర్ లో ఇటీవల మరణించిన బిఆర్ఎస్ యువ నాయకుడు తోయేటి వెంకటేశం కుటుంబాన్ని అలాగే అప్పనపల్లి రాములు కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శించారు.వారి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

### హరికృష్ణ ఆరోగ్యం ఎలా ఉంది

హరికృష్ణ ఆరోగ్యం ఎలా ఉంది అని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి సొసైటీ చైర్మన్ హరికృష్ణ రెడ్డిని అడిగి తెలుసుకున్నారు.రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ సొసైటీ చైర్మన్ హరికృష్ణ రెడ్డిని గుడికందుల లో ఎమ్మెల్యే గారు పరామర్శించారు.. అదే గ్రామానికి చెందిన ఇటీవల వివాహం చేసుకున్న కొక్కొండ నాగార్జున రెడ్డి – అఖిల దంపతులను ఎమ్మెల్యే ఆశీర్వదించారు.. గ్రామం లో నిర్మిస్తున్న ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణాన్ని పరిశీలించారు..


### విద్యార్థులు ఉన్నత లక్ష్యం తొ ముందుకు సాగాలి

విద్యార్థినిలు ఉన్నత లక్ష్యంతో ముందుకు సాగాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి గారు పిలుపునిచ్చారు రాంపూర్ లోని రాంపూర్ లోని బాలికల గురుకుల కళాశాలను ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ చేశారు ఈ సందర్భంగా విద్యార్థులకు సరైన విద్య భోజనం వసతులు అందుతున్నాయా అని ఆయన ఆరా తీశారు ఈ సందర్భంగా కళాశాలలో నెలకొన్న విద్యుత్ తాగునీటి క్రీడాస్థల సమస్యలను ప్రిన్సిపాల్ ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకెళ్లగా వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.. ఎమ్మెల్యే వెంట మండల పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి, నాయకులు చిలువెరి మల్లారెడ్డి, సుకూరి లింగం, బాలరాజు, బోధనం కనకయ్య, సుతారి రమేష్, కొమ్ము శరత్, కుర్మ యాదగిరి, బాలరాజు, ఎల్లం,, శ్రీనివాస్ గౌడ్, మంగ నర్సింలు, యాదగిరి,అశోక్, రాజిరెడ్డి, భైరాగౌడ్, బాల్ రెడ్డి, బైరారెడ్డి, జంగిడి బిక్షపతి,రాజశేఖర్, బండారు స్వామి గౌడ్ తదితరులు ఉన్నారు.

## ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టిన లారీ,.

### మహిళ మృతి. ఇద్దరికీ గాయాలు

చేగుంట:: మేజర్ న్యూస్::



ముందు వెళుతున్న ద్విచక్ర వాహనాన్ని లారీ ఢీకొట్టడంతో మహిళ మృతిచెందగా ఇద్దరికీ గాయాలైన సంఘటన చేగుంట పోలీస్ స్టేషన్ పరిధిలోని మాసాయిపేట వద్ద శనివారం జరిగింది. చేగుంట ఎస్సై చైతన్య రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం తూప్రాన్ మండలం ఇస్లాంపూర్ గ్రామానికి చెందిన పాటి చందు తన భార్య లక్ష్మి తో కలిసి తమ కుమారుడు కుమారుడు చదువుతున్న మాయసాయిపేట మండలం రామంతాపూర్ శివారులో గల జాన్ అకాడమీ పాఠశాలకు వెళ్లారు. పాఠశాలలో కుమారునికి సంబంధించిన రుసుమును చెల్లించి కుమారునితోపాటు ద్విచక్ర వాహనంపై ఇస్లాంపూర్ కు బయలుదేరారు. ఈ క్రమంలో మాసాయిపేట వద్దకు చేరుకోగానే వెనక నుండి వస్తున్న లారీ ఢీ కొట్టింది. దాంతో లక్ష్మి (26) తలపై నుండి లారీ మెల్లగా అక్కడికక్కడే మృతి చెందింది. గాయాలైన చందు, చరణ్ పిల్లను తూప్రాన్ ఆసుపత్రికి తరలించారు. బంధువుల ఫిర్యాదు మేరకు శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చైతన్య రెడ్డి తెలిపారు.

## బాలున్ని చితకబాదిన ఘటనపై.. పోలీసుల విచారణ వేగవంతం.

### నిందితునిపై(తండ్రి)పై పలు కేసులు.

రామాయంపేట మేజర్ న్యూస్



బాలున్ని చిత్రహింసలు పెట్టి,చితకబాదిన ఘటనలో పోలీసులు శనివారం విచారణ చేపట్టారు.మెదక్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వంశీ వద్దకు వెళ్లి విచారణ జరిపిన మీదట ఏఎస్ఐ కృష్ణ ఫిర్యాదు ఆధారంగా..118 క్లాస్ (1),జువెనల్ అండ్ 75 ఆఫ్ జెస్టిస్ యాక్ట్ ప్రకారం సత్యనారాయణ పై కేసులు చేశారు. తాగిన మత్తులో కొట్టగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పిల్లాడిని విచారించిన పెదప ఈ కేసులు చేసినట్లు ఎస్సై బాలరాజు తెలిపారు.

## సీసీ కెమెరాల రిపేర్ నిమిత్తం పదివేలు అందించిన మాజీ సర్పంచ్..



రామాయంపేట మేజర్ న్యూస్

నిజాంపేట మండల పరిధిలోని చల్మెడ గ్రామంలో గతంలో గ్రామస్తుల సహకారంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఇట్టి సీసీ కెమెరాలు పనిచేయకపోవడంతో సీసీ కెమెరాలు రిపేరు కొరకు గ్రామ తాజా మాజీ సర్పంచ్ చప్పేట నరసింహారెడ్డి, తన వంతు సహాయంగా 10 వేల రూపాయలను హెడ్ కానిస్టేబుల్ మురళీధర్ కు అందించారు.గ్రామంలో సీసీ కెమెరాలో ఏర్పాటుతో దొంగతనాలు తగ్గాయన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ పర్శరాములు గౌడ్,రైటర్ రాజు,తదితరులు ఉన్నారు.

## పశు వైద్యశాల ద్వారా సమర్థవంతమైన సేవలు అందించాలి...

పాపన్నపేట మేజర్ న్యూస్:



మండల పరిధిలోని ఎల్లాపూర్ గ్రామంలోని పశువైద్యశాలను కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. వైద్య సేవలు, మందుల రికార్డులను పరిశీలించారు. పశు వైద్యశాలకు క్రమం తప్పకుండా విధులకు హాజరు కావాలని సిబ్బందిని ఆదేశించారు.హాస్పిటల్ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని,ఎప్పుడు పాడి రైతులకు అందుబాటులో ఉండి పాడి పశువుల సంరక్షణకు తీసుకోవలసిన జాగ్రత్తలను రైతులకు వివరించి వైద్య సేవలు అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట పశు వైద్య అధికారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడు రామాయంపేటకు వస్తున్న ఆధ్యాత్మికవేత్త,సమాజ సేవకురాలు భారతీయం సత్యవాణి.

రామాయంపేట మేజర్ న్యూస్



రామాయంపేట, సమాజ సేవకురాలు,భారతీయ సంస్కరణ ఉద్యమ వ్యవస్థాపకురాలు, వివిధ బిరుదులు అందుకున్న భారతీ యం సత్యవాణి ఆదివారం మెదక్ జిల్లా రామయంపేట వస్తున్నారు. ఆమెతో పాటు తెలంగాణ ప్రాంత సరస్వతి విద్యాపీఠం అధ్యక్షురాలు అనఘా వెంకటలక్ష్మి లు చేరుకొని స్థానిక శిశు మందిర్ లో జరిగే సప్తశక్తి సంఘం కార్యక్రమంలో పాల్గొని మహిళలను భక్తి భావం పట్ల జాగృతం చేస్తారు. మధ్యాహ్నం రెండు గంటలకు చేరుకున్న వారు ఆధ్యాత్మికతపైనా వివరిస్తారు.దేశం పట్ల ప్రత్యేక భావం,దైవభక్తి పట్ల ప్రధానంగా మహిళలు ముందుండి పాల్గొనాలన్న దానిపై సత్యవాణి జాగృతం చేయనున్నారు. అంతేగాక భారతీయతను దిగదారుస్తున్న వివిధ అంశాల పట్ల వారు చైతన్యం రగిలిస్తారని స్థానిక అశోక్ సింగాల్ శిశుమందిర్ ప్రిన్సిపాల్ కవిత శనివారం విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి

పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్



పెద్ద శంకరంపేట మండల పరిధిలోని ఆయా గ్రామాలకు చెందిన పలువురు లబ్ధిదారులకు శనివారం నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి సి ఎం ఆర్ ఎఫ్ చెక్కులను అందజేశారు పెద్ద శంకరంపేట మండల పరిధిలోని గోపని వెంకటాపూర్ గ్రామానికి చెందిన నీరుడి కల్పనకు 37,500. మూసాపేట గ్రామానికి చెందిన లచ్చుమ్మకు 9000. వడ్డే లక్ష్మికి 10 500 రూపాయల సి ఎం ఆర్ ఎఫ్ చెక్కులను అందజేశారు.. ఈ కార్యక్రమంలో పేట మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్.. బి ఆర్ ఎస్ నాయకురాలు అవుసుల భవాని. నాయకులు అంజయ్య నరసింహులు యాదుల్.. సాయిలు గంగారెడ్డి నాగయ్య నరసింహ చారి తదితరులు పాల్గొన్నారు..

## గ్రామ పంచాయతీలకు సంబంధించి ఆడిటింగ్..

రామాయంపేట మేజర్ న్యూస్

నిజాంపేట మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం అడిట్ ఆఫీసర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం గ్రామ పంచాయతీలకు సంబంధించి 2024, 2025కు ఆడిటింగ్ చేపట్టారు.ఈ కార్యక్రమంలో 14 గ్రామ పంచాయతీలకు సంబంధించి గ్రామ కార్యదర్శిలు పాల్గొని పనుల వివరాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జిఎంపీఓ నరసింహారెడ్డి,కార్యదర్శులు మహమ్మద్ హరిఫ్ హుస్సేన్, రాము, నాగలక్ష్మి,భాగ్యలక్ష్మి, తదితరులు ఉన్నారు.